క్లుప్తంగా

జాబ్‌మేళాలో 11 మంది ఎంపిక

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలలో 11 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, జవహ నాలెడ్జ్ సెంటర్ డాక్టర్ రజిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

మదనపల్లె: పట్టణంలోని నెమలినగర్‌లో ద్విచక్రవాహనం చోరీకి గురైనట్లు వన్ టౌన్ సి.ఐ మహబూబ్‌బాషా తెలిపారు. స్థానికంగా నివాసమున్న సయ్యద్‌బేగ్ ఈనెల 24వ తేదీన ఇంటిముందు తన బజాజ్ పల్సర్ వాహనాన్ని ఉంచి ఇంట్లో నిద్రించాడు. మరుసటి రోజు ఉదయం లేచి చూడగా ద్విచక్రవాహనం కనిపించకుండా పోయింది. దీంతో సయ్యద్‌బేగ్ తన స్నేహితులతో కలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. అయినా ఆచూకీ లభించక పోవడంతో బుధవారం వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు బైక్‌చోరీపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మిట్స్ విద్యార్థులకు జాతీయ స్కాలర్ షిప్పులు

కురబలకోట: అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ ఆఖరి సంవత్సరం విద్యార్థి గొండుపల్లె పల్లవికి యూజీసీ సింగిల్ గర్ల్ చైల్డ్ ఇందిరాగాంధీ స్కాలర్ షిప్ కింద రూ.78 వేలు, ఎంసీఏ చివరి సంవత్సర విద్యార్థి పల్లె చంద్రావతికి రూ.36,200 లభించినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ల అభినందించారు.

వేళకు బస్సులు నడపాలి

మదనపల్లె సిటీ: బి.కొత్తకోట, తంబళ్లపల్లె మార్గాల్లో కేటాయించిన సమయం ప్రకారం బస్సులు నడపాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓఆర్‌లో రెండవ స్థానం, కెంఎంపిఎల్‌లో మొదటిస్థానం నిలిచిందన్నారు. బ్యాటరీ మెయింటెన్స్‌లో రాష్ట్ర స్థాయిలో 8వ స్థానం వచ్చినట్లు తెలిపారు. అందరి సమిష్టితోనే డిపో ఆదర్శ డిపోగా గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. కార్గో ఆదాయం పెంచాలన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి,ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు.

మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు



మాట్లాడుతున్న ఎంపీపీ దస్తగిరి

కురబలకోట: అర్హులైన వారికి ఉచితంగా ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు ఎంపీపీ బి. దస్తగిరి తెలిపారు. బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నందిరెడ్డి గారిపల్లె సచివాలయం వద్ద నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంత వరకు గ్యాస్ కనెక్షన్ లేని మహిళలకు ఉజ్వల్ యోజన కింద గ్యాస్ సిలిండర్, స్టౌవ్ ఉచితంగా ఇస్తున్నారన్నారు. ఇందుకు అర్హులైన వారు సమీప గ్యాస్ ఏజెన్సీల వద్ద ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్కు, రేషన్‌కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, కులం సర్టిఫికెట్ లేదా ఇంటి పన్ను రశీదు, బియ్యం కార్డులో సభ్యుల ఆధార్ కార్డులతో పాటు మొబైల్ నెంబరుతో సంప్రదించాలన్నారు. అవకాశాన్ని అర్హులైన వారంతా వినియోగించుకోవాలన్నారు. ఎంపీడీఓ దిలీప్‌కుమార్, గ్రామ ఇన్‌చార్జి మదార్ సాబ్, ఉప సర్పంచ్ సత్యం, కార్యదర్శి సఫీయా, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వైద్యశాల కొత్త భవనం ప్రారంభం

తంబళ్లపల్లె: త్వరలో వైద్యశాల నూతన భవనం ప్రారంభం అవుతుందని స్థానిక వైద్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య అన్నారు. బుధవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కమిటీ సభ్యులు వివిధ అంశాలు, సమస్యలపై చర్చించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ కొత్త భవనంలో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టుల భర్తీకి తీర్మానం అమోదించారు. ఆస్పత్రిలో చిన్న చిన్న మరమ్మతులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, సభ్యులు మెడికల్‌షాపు నారాయణరెడ్డి, రామ్మూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా

తంబళ్లపల్లె: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని ఈఆర్ఓ రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు జాబితాలను ప్రదర్శిస్తారని చెప్పారు. ఓటర్లు జాబితాను పరిశీలించి తప్పొప్పులను సరిచేసుకునేందుకు సవరణలు చేసుకోవాలని సూచించారు.

పార్టీ శ్రేణులు ఎన్నికలకు సమాయత్తం కావాలి

- వచ్చే ఎన్నికల్లో జగన్ సీఎం కావడం తథ్యం
- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు
- గెలుపునకు ప్రతి ఓటు కీలకమైంది
- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : వైఎస్సార్ సీపీ శ్రేణులు వచ్చే ఎన్నికలకు సమాయత్తం కావాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించారు. పీలేరులో పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో సుమారు 12 వేల ఇళ్లు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. పీలేరు ప్రజల చిరకాల వాంఛ వందపడకల ఆస్పత్రి నెరవేర్చిన ఘనత తమదేనన్నారు. జగనన్న ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, ఏప్రిల్‌లో ఎన్నికలు, మే నెలలో కౌంటింగ్ ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పార్టీ గెలుపుకు ప్రతి ఓటు కీలకమైందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి పరిస్థితిలోనూ నిర్లక్ష్య ధోరణి కనబరచరాదన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ ఓటర్లు డబుల్ ఎంట్రీలు చేసుకున్నారు. వాటిని పరిశీలించి ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు నమోదు ప్రక్రియ డిసెంబర్ 15 లోపు చేయాలని సూచించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2014, 2019లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏడాది పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించామన్నారు. పార్టీలకతీతంగా పథకాలు అందించిన తమకు ప్రజల నుంచి మద్దతు ఉందని తెలిపారు. 2024ఎన్నికల్లోనూ విజయం సాధించడం తథ్యమని, జగన్ సీఎం కావడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి. రాకేష్‌రెడ్డి, ఎంపీపీ సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్ జీనత్‌షఫీ, నాయకులు హబీబ్ బాషా, హుమయూన్, మహితా ఆనంద్, నాగరాజమ్మ, ఎస్.వి. చలపతి, నారే వెంకటరమణారెడ్డి, అమరనాథరెడ్డి, భవనం వెంకటరమణారెడ్డి, పెద్దోడు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారు ఏర్పాటుకు కృషి

పీలేరులో రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.గ్రామీణ ప్రాంత రైతులను దళారీ వ్యవస్థ నుంచి కాపాడ్డానికి కృషి చేస్తామన్నారు. మార్కెట్ ఆదాయం పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర మార్కెట్‌లో మౌలిక వసతులు కలిప్ంచాలన్నారు. మార్కెట్ యార్డుకు సంబంధించి రూ. 16 లక్షలు నిల్వ ఉందని తెలిపారు. పీలేరు ప్రాంతంలో వ్యవసాయం ఆధారపడి జీవనం సాగించే ప్రజలు ఎక్కువగా ఉన్నారన్నారు. అందుకు అనుగుణంగా రైతు బజారు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం తలపుల పంచాయతీలో అబ్బవరంపల్లె, చెరుకువారిపల్లె, హరిజనవాడ, ఎరుకులపాళెం తదితర గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన పథకాలు చదివి వినిపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జి.వి.రాకేష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, సర్పంచ్ జీనత్‌షఫీ, నాయకులు హబీబ్‌బాషా, ఎస్.వి. చలపతి, డైరెక్టర్లు కాలనీ చిన్న, మునీర్, వ్యవసాయ సలహామండలి సభ్యులు పరుశురాం, సర్పంచ్ శిరీష, నాయకులు సందీప్‌రెడ్డి, అమరనాథరెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటరమణనాయుడు, మదనమోహన్‌నాయుడు, చక్రపాణిరెడ్డి, అమరనాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు

ప్రజలు సీఎంగా జగన్‌నే కోరుకుంటున్నారు

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



ఎన్‌వీఆర్ లేఅవుట్ సచివాలయంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా సీఎం జగనే కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 13వవార్డు ఎన్‌వీఆర్ లేఅవుట్, 34వవార్డు రామిరెడ్డిలేఅవుట్, మండలంలోని కోళ్లబైలు-1 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల్లో వివిధ పథకాల రూపంలో ప్రజలకు అందించిన లబ్ధి వివరాలను తెలిపే సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...నాలుగన్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపనులు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజల బాగోగులు ఆకాంక్షిస్తూ, సీఎం జగన్ మోహన్‌రెడ్డి అనేకానేక సంస్కరణలు, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం గ్రామ, వార్డుల్లో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న హయాంలో ప్రతి ఇంటికీ మేలు జరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, కౌన్సిలర్ ఫర్జానారఫీ, జేసీఎస్ కన్వీనర్ బావాజీ, మునిశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, శీలంరమేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

మదనపల్లె : ఊసరవెల్లిలా రంగులుమార్చి ప్రజలను దగా, మోసంచేసే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని సీటీఎం-2 పంచాయతీ రేగంటివారిపల్లె సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు సర్పంచ్ బండపల్లిఈశ్వరమ్మ, ఆర్‌బీకే చైర్మన్ బండపల్లివెంకటరమణ, అక్కులప్ప, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న పాలనలో అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, గ్రామంలో జరిగిన అభివృద్ధిపై వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ, ప్రత్యేకంగా ముద్రించిన బుక్‌లెట్స్‌ను అందించారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కన్వీనర్ దండుకరుణాకర్ రెడ్డి, వెలుగుచంద్ర, ఎంపీటీసీలు భారతి, అనసూయ, మురళీ, ఖాదర్, జాకీర్, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

రీసర్వే పకడ్బందీగా చేపట్టండి

–జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

పెద్దతిప్పసముద్రం: రీసర్వేను జవాబుదారీగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని జగడంవారిపల్లి, బూచిపల్లి పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సర్వేకు సంబంధించిన రికార్డులు, మ్యాప్‌లను క్షుణంగా పరిశీలించారు. సర్వే విషయాన్ని అధికారులు ముందుగా సమాచారం ఇచ్చారా అని జేసీ రైతులను అడిగారు. రీసర్వేకు ముందుగా గ్రామాల్లో చాటింపు వేయించాలని లేకుంటే సచివాలయ వలంటీర్ల ద్వారా రైతులకు సమాచారం అందించాలన్నారు. వివాదాస్పదంగా ఉన్న భూములకు సంబంధించి భాగస్తులు, హక్కుదారులందరికీ ముందస్తుగా నోటీసుల ద్వారా సమాచారం అందించాలన్నారు. భూమి హద్దులు, అనుభవదారులకు సంబంధించిన భూమి పత్రాలు, సబ్ డివిజన్, వన్ బీ రికార్డులను క్షుణంగా పరిశీలించి రైతులు, గ్రామస్తుల సహకారంతో భూ సమస్యలను రీసర్వేలో పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని భూసమస్యల విషయాన్ని ఆర్డీవో సూచనలతో చేపట్టాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ విద్యాసాగర్, జిల్లా సర్వేయర్ ప్రసాద్, రీజనల్ సర్వేయర్ లక్ష్మినారాయణ, రీసర్వే డిప్యూటి తహసీల్దార్ ధనంజనేయులు, మండల సర్వేయర్ రఫీక్, ఆర్ఐ అనీషా, వీఆర్వో సుస్మిత తదితరులు ఉన్నారు.

అసలు హక్కుదారులదే ఆ భూమి

–తహసీల్దార్ రఫీక్

బి.కొత్తకోట: మండలంలోని గోళ్లపల్లె గ్రామంలోని సర్వే నంబర్ 427/బీ 2 బీలోని 2.27 ఎకరాల భూమికి అసలు హక్కుదారులే యజమానులని తహసీల్దార్ ఎస్.రఫీక్ అహ్మద్ స్పష్టం చేశారు. బుధవారం ఈ భూమిలో సీపీఎం కార్యకర్తలు పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు మార్చుచేసి మరొకరికి వన్‌బీ జారీ చేసారని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆరోపించారు. దీన్ని సవరించి చర్యలు తీసుకోకుంటే ఆందోళనకు నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనిపై తహసీల్దార్ స్పందించి రికార్డులను పరిశీలించారు. అసలు యజమానులకు కాకుండా ఇతరులకు భూ హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్రమించవని, రికార్డులు పరిశీలించుకుంటే వాస్తవాలు తెలుస్తాయని వివరించారు.

తీరిన 'గడపగడపకు మన ప్రభుత్వం' హామీ

కలకడ : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మంచినీటి సమస్యపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీపీ శ్రీదేవి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించారు. 15రోజుల క్రితం మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ యర్రయ్యగారిపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాఠశాలలోని మంచినీటి సమస్యను వివరించారు. ఎంపీపీ శ్రీదేవి, షావత్‌అల్లీఖాన్ స్పందించి పాఠశాలకు అవసరమైన మోటార్‌ను అందజేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. బుధవారం పాఠశాలకు మోటార్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ మునీంద్రనాయక్, రామచంద్రారెడ్డి, ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు పరిరక్షించాలి



శ్రీకృష్ణమందిరంలో ఆలయ కమిటీ సభ్యులతో కమలానందభారతి స్వామి

మదనపల్లె సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాల భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజయవాడ భువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానందభారతి అన్నారు. బుధవారం స్థానిక చిప్పిలిలోని చిట్టి అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూకబ్జాదారులు ఆలయాల భూములు యథేచ్ఛగా ఆక్రమణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ భూములు ఆక్రమించినా ఎప్పటికైనా కోర్టులో దేవదాయశాఖకు అనుకూలంగా తీర్పువస్తుందన్నారు. ఇప్పటికైనా కబ్జాదారులు దేవదాయ భూములు ఆక్రమణలుకు పాల్పడవద్దని సూచించారు. 2024 జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభంకానున్నట్లు పేర్కొన్నారు. ఇందు కోసం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని ఆలయాలను సందర్శించి హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయాలు సందర్శన

స్థానిక చిప్పిలిలోని సత్యానారాయణస్వామి ఆలయాన్ని కమలానందభారతి సందర్శించారు. వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

'ఆడుదాం ఆంధ్రా' పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కలికిరి: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీఓ గంగయ్య కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో విద్యార్థి ఐదు క్రీడాంశాలలో రిజిస్ట్రేషన్ స్థానిక గ్రామ సచివాలయంలో చేసుకోవచ్చన్నారు.

కరువు పరిశీలనకు త్వరలో కేంద్ర బందం

– జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్



ముదివేడు సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

కురబలకోట: జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలనకు కేంద్ర బందం త్వరలో రానుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని దాదంవారిపల్లె, ముదివేడు, మట్లివారిపల్లె ఆర్బీకేలను పరిశీలించారు. ఏఓలు, రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కరువు బందం పరిశీలించాల్సిన ప్రాంతాలు ఎక్కడన్నది పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వచ్చేనెల 7న మండలంలో కేంద్ర బందం పర్యటించే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇంకా ఎక్కడెక్కడ పరిశీలిస్తారన్నది ఖరారు చేసే ప్రక్రియలో జిల్లా ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలిపారు. ఫొటో ఎగ్జిబిషన్‌కు కరువును ప్రతిబింబించేలా తగిన ఫొటోలను సిద్ధం చేయాలన్నారు. మదనపల్లె ఏడీఏ దీక్షా కుమారి, ఏఓ రాధ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

వాల్మీకిపురం: హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిటిసి కౌన్సిలర్ లోకేష్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లతాంజలి, అలివేలు, శోభ, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు పౌరుల బాధ్యత

– ఆర్డీఓ ఎం.ఎస్.మురళి



ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మదనపల్లె : ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు పౌరుల బాధ్యత. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలనే యువతీ, యువకులు, విద్యావంతులు ఓటరుగా నమోదుచేసుకోవాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. బుధవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా 18-19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుచేసుకోవాలని పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చిత్తూరుబస్టాండ్, టౌన్‌బ్యాంక్, మున్సిపాలిటీ, బెంగళూరుబస్టాండ్, శ్రీకృష్ణదేవరాయసర్కిల్ మీదుగా ఎన్‌టీఆర్ సర్కిల్ వరకు, అక్కడి నుంచి జెడ్పీహైస్కూల్ మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ మాట్లాడుతూ...అర్హులందరూ ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి ఏటా నాలుగుసార్లు ఓటరు నమోదు ప్రక్రియ చేపడుతోందన్నారు. జనవరి 1, 2024 తేదీ నాటికి పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహిస్తున్నామని, ఆయా తేదీల్లో బీఎల్వోలు స్థానిక పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌చాంద్, మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, డీఏఓ శేషయ్య, డీటీ గురుప్రసాద్, ఎలక్షన్ డీటీ అస్లాం, ఆర్ఐ రెడ్డెప్ప, ఆప్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యం, నిందితులను చూపుతున్న ఎస్ఈబీ అధికారులు

ములకలచెరువు: అక్రమంగా విక్రయిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లికా బుధవారం తెలిపారు. ఆమె కథనం మేరకు.. ములకలచెరువు సర్కిల్ పరిధిలోని తంబళ్లపల్లి మండలం కొత్తపల్లికి చెందిన వెంకటరమణారెడ్డి (64) కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించామన్నారు. అతడి నుంచి 528 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించిన తెలిపారు. ఇదే కేసుకు సంబంధించి మరో వ్యక్తి నరేంద్ర నాయుడు(28) పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వాల్మీకిపురం: రాష్ట్రంలో మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం కింద సంఘ సభ్యులు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్టు మొదటి వార్షికోత్సవాన్ని బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని మహిళల కోసం చేయూత మహిళా మార్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం డిపియం రూతు మాట్లాడుతూ మార్టు ఏర్పాటు చేసిన సంవత్సరంలోనే 9 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని సంఘ సభ్యులకు డివిడెంట్ రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు ప్రతి ఏడాది డివిడెండ్ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. అన్ని సంఘాల సభ్యులు వ్యాపార లావాదేవీలు చేయడం వలనే ఇంత ఆదాయం వచ్చిందన్నారు. 15 లక్షలతో మొదలు పెట్టిన మార్ట్ ఇప్పటికి 2.15 కోట్లు వ్యాపారం చేయడం జరిగిందన్నారు. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఏపీఎం నరసింహులు, జడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు కేశవ రెడ్డి, నీళ్ళభాస్కర్, శ్రీధర్‌రాయల్, ఆనంద, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై దృష్టిసారించాలి

కలికిరి: బీఎల్ఓలు ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దారు భాగ్యలత అన్నారు. బుధవారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 18సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. డిప్యూటీ తహశీల్దారు సయ్యద్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ పీరాన్, ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.

జగనన్నతోనే అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు







తంబళ్లపల్లె: రేణిమాకులపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం, పెద్దమండ్యం : డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ, ములకలచెరువు: మాట్లాడుతున్న ఎంపీపీ సాయిలీల

గుర్రంకొండ: రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు జగనన్నతోనే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జెడ్పీటీసీ సద్రీన్‌ముక్తియార్ అన్నారు. బుధవారం మండలంలోని టి.పసలవాండ్లపల్లె సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయం వద్ద జగనన్న ప్రభుత్వం గ్రామంలో ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చారో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ కరుణాకర్, మార్కెట్ కమిటీడైరెక్టర్లు గంగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కురబలకోట: ప్రజలకు సంక్షేమపథకాలు అందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని ఎంపీపీ బి. దస్తగిరి, జెడ్పీటీసీ బైసాని జ్యోతి అన్నారు. బుధవారం అంగళ్లులో వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతుండడంతో పేదరికం తగ్గిందన్నారు. వారి జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. నాయకులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్వీ రమణారెడ్డి, భూదేవి, ఫజరుల్లా, ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

కేవీపల్లె : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వగళ్ల గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, ప్రభుత్వం అందించిన పథకాల బోర్డు ఆవిష్కరించారు. పార్టీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, సర్పంచ్ రెడ్డికాంతమ్మ, ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ సుగుణమ్మ, నాయకులు జయరామచంద్రయ్య, సతీష్‌రెడ్డి, తాతయ్య,శ్రీనివాసులురెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ అన్నారు. మండలంలోని బండమీదపల్లె గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొలక బయ్యారెడ్డి, మాజీ సర్పంచ్ మొలక సాంబశివారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌భాషా, పంచాయతీ కార్యదర్శి శైలజ, వలంటీర్‌లు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, పేదల సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగులమ్మ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయం 2 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, ఈవో ఉదయ్ కుమార్, నాయకులు కేశవ రెడ్డి, నీళ్ళభాస్కర్, అబ్దుల్ కలీమ్, శ్రీధర్‌రాయల్, ఆనంద,రాయుడు, రఘు, రవి, వలంటీర్లు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర అన్నారు. బుధవారం మండలంలోని రేణిమాకులపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచు మహమ్మద్‌అలీ, ఎంపీటీసీ మహేష్, నాయకులు నారాయణరెడ్డి, గట్ల సురేంద్ర పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి

ములకలచెరువు: ప్రతి ఒక్కరికీ మేలు జరగాలంటే రాష్ట్రానికి జగనన్నమళ్లీ సీఎం కావాలని ఎంపీపీ సాయిలీల, ఎంపీడీఓ అశ్విని అన్నారు. బుధవారం బురకాయలకోటలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. అనంతరం సచివాలయంలో అభివృద్ధి సమాచార డిజిటల్ బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ, ఎంపీటీసీ లక్ష్మిదేవి, నాయకులు రవిశేఖర్‌రెడ్డి, ఫకృద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

రామసముద్రం : పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని వైస్ ఎంపీపీ రమణారెడ్డి తెలిపారు. కుదురుచీమనపల్లె పంచాయతీలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, కన్వీనర్ నందకిశోర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డిలు హాజరయ్యారు. అనంతరం పథకాల బోర్డును ప్రారంభించి, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు గెవన్న, బాబు, భాస్కర్, తిమ్మయ్య, కృష్ణప్ప, సుబ్బారెడ్డి, గంగప్ప, సమీఉల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.